

ఆసిఫాబాద్ టౌన్ : జిల్లా కేంద్రంలోని దస్నాపూర్‌కు చెందిన 40 మందికి కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు



కెరమెరి : పార్టీలో చేరి అండగా ఉంటామని నినదిస్తున్న కార్యకర్తలు



వాంకిడి: మండలంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మాణిక్యాపూర్ సర్పంచ్ వల్క రాధ, కార్యకర్తలు

# ఆశీర్వదించండి అండగా ఉంటా



కెరమెరి : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి

- బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి
- ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి
- బీఆర్ఎస్‌లో భారీ చేరికలు
- గ్రామాల్లో జోరుగా నాయకుల ప్రచారం

కెరమెరి, నవంబర్ 23: గ్రామాల అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజలను సంక్షేమం ఫలాలతో ఆదుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వాని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని కొటారి, కొలాం గూడ, రాంనగర్, కొత్తగూడ, అంబారావ్‌గూడ, రింగన్ ఘాట్, గోయాగాం, ధనోర, పార్డ, సుర్దాపూర్ గ్రామాల్లో నాయకులు మర్సుకోల సరస్వతి, బుర్స పోచయ్యతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోకి వచ్చిన కోవలక్ష్మికి మంగళహారతులతో మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దారని తెలిపారు. గతంలో ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టని రైతు బంధు, రైతు బీమా, దళితబంధు, కల్యాణలక్ష్మి వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందని పేర్కొన్నారు. ఈసారి హ్యాట్రిక్‌గా బీఆర్ఎస్ అధికారంలో రాగానే తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యంతో పాటు నెలకు 3వేల నగదు, రూ.5లక్షల బీమా సౌకర్యం కల్పిస్తుందన్నారు. ప్రతి కుటుంబానికి రూ.400లకే వంట గ్యాస్ ఇచ్చి ఆదుకుంటుదని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.15లక్షల వరకు వైద్యసదు పా యం కల్పించడంతో పాటు గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్ల నిర్మాణానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం చేస్తుందన్నారు. కాంగ్రెస్‌లో డబ్బులున్న వారికే స్థానం ఉందని, స్థానికులను కాదని అడ్డుదారిలో వలస వచ్చిన దోపిడీదారులకు పెద్దపీట వేసిందని దుయ్యబట్టారు. టికెట్ల అమ్మకం నుంచి పదవుల కోసం కొమ్ములాట లాడే కాంగ్రెస్‌కు కాలం చెల్లిందని ఎద్దేవా చేశారు. కోట్లు ఇచ్చి టికెట్ సంపా దించిన వారు రేపు గెలిస్తే అభివృద్ధిని విస్మరించి పదవులను అడ్డుపెటుకొని దోపిడీకి పాల్పడడం ఖాయమని ఆమె జోష్యం చెప్పారు. కపట నాటకమాడుతూ కల్లిబొల్లి కబుర్లతో ఓటు అడిగేందుకు గ్రామాల్లోకి వచ్చే వారిని తరిమేయండని ప్రజలకు పిలుపునిచ్చారు. పోలింగ్ కేంద్రాల్లో ఆందోళన చెందకుండా కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెందోర్ మోతీరాం, జడ్పీటీసీ సెడ్మాకి దుర్పతాబాయి, వైస్ ఎంపీపీ సయ్యద్ అబుల్ కలాం, నాయకులు హకీం అన్సారి, శేషరావ్, బాలాజీ, ఉత్తమ్ నాయక్, కుమ్రం భీంరావ్, చందన్‌షా, రఘునాథ్, ఆదే శంకర్, సెండే సక్కారాం, సర్పం చ్‌లు కుమ్రం నాణేశ్వర్, గుణవంత్‌రావ్, లక్ష్మిబాయి, భీంరావ్, సోము, ఉపసర్పంచ్ సయ్యద్ రిజ్వాన్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**● ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం**

వాంకిడి,నవంబర్ 23 : మండలంలోని గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం చేస్తున్నారు. పార్టీ మండలా ధ్యక్షుడు, జడ్పీటీసీ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయా లని కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో సర్పంచ్‌లు, బండే తుకారాం, అయ్యూబ్, పవన్, కమలాకర్, కిష్టు, ఎంపీటీసీ ప్రవీణ్, నాయకులు దీపక్ ముండే, అశోక్, కొండ రవి, శఫీక్, కమలాకర్, మాజీ ఎంపీటీసీ సోమేశ్వర్,(బీఆర్ఎస్‌వీ)నాయకుడు రాజ్‌కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**● జిల్లా కేంద్రంలో..**

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్23 : బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి గెలుపే లక్ష్యంగా గురువారం నాయకులు,కార్యకర్తల విస్తృత ప్రచారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రాజంపేట్, సాయినగర్‌లో కోవ లక్ష్మి కూతురు కోవ మాన్విత బీఆర్ ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మైనార్టీ నాయకులు బజార్వాడి, సందీప్ నగర్ తదితర వాడల్లో ప్రచారం నిర్వహించారు. మండలంలోని గుండిలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించి కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**● బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు..**

ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోకు ఆకర్శితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. జిల్లా కేంద్రంలోని దస్నపూర్‌కు చెందిన 40 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. రాబోవు బీఆర్ఎస్ ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడానికి ఉన్నతమైన మ్యానిఫెస్టోతో సిద్ధంగా ఉందన్నారు.కార్యక్రమంలో నాయకులు సాలాం, ఇర్ఫాన్, రాజ్‌కుమార్, రాజేంద్ర ప్రసాద్, జాబరి రవీందర్, శ్యాంరావు, నిస్సార్, బాలేశ్, కృష్ణ తదితరులు ఉన్నారు.

**● ఇంటింటికీ బీఆర్ఎస్**

రెబ్బెన, నవంబర్ 23: మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు ఇంటింటికీ వెళ్లి విసృత ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ సర్కారు అమలు చేసిన పథకాలు, కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడ్డ బాధలు, బీఆర్ఎస్ సర్కారు తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత చేసే పథకాల గురించి ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీమోజార్టీతో గెలిపిస్తే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తాయని వివరిస్తూ బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరుతున్నారు. గోలేటి వారసంత లో బీఆర్ఎస్ ప్రచార రథంతో సంక్షేమ పథకాలపై పాటలు పాడుతూ ప్రచారం హోరెత్తించారు. ప్రజాప్రతినిధు లు, మహిళా కార్యకర్తలు, నాయకులు ప్రచార రథం ముందు నృత్యం చేస్తూ బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

**● జైనూర్‌లో బీఆర్ఎస్ భారీ రోడ్‌షో**

జైనూర్ నవంబర్ 23: తెలంగాణలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసీఆర్ ప్రమాణం స్వీకారం చేయబోతున్నారని ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి స్పష్టం చేశారు. మండల కేంద్రంలో గురువారం స్థానిక కాలేజీగూడ నుంచి జైనూరు ప్రధాన రోడ్డు వైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మితోపాటు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆదిలాబాద్ జిల్లా పరిషత్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రాథోడ్ జనార్దన్, నాయకులు విస్తృతంగా వారసంతలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజ్ గూడ నుంచి ఝాన్సీరాణి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. డప్పు వాయిద్యాల మధ్య నృత్యం చేశారు. అదేవిధంగా ఆదివాసీలు మహిళలు భారీ ఎత్తున నృత్యాలు చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కుమ్రం భీం జైనూర్ గ్రామ వ్యవస్థాపకుడు కాశీపటేల్ విగ్రహాలకు ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి ఎమ్మెల్యే ఆత్రం సక్కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి మాట్లాడుతూఆసిఫాబాద్ నియోజకవర్గంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌గా తాను, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు గణనీయంగా ప్రభుత్వం నుం చి నిధులు తెప్పించి అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు చేయించామన్నారు. మారుమూల గ్రామాల్లో ఇప్పటికే తాగునీరు, రోడ్లు ,మురికి కాలువలు, మంజూరు చేసి పనులు వేగవంతం చేశామని చెప్పారు. నియోజకవర్గంలో అన్ని వర్గాలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాలంటే ఆసిఫాబా ద్ నియోజకవర్గం మరింత అభివృద్ధి కోరి కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు మర్సకోల సరస్వతి, వంజారి సంఘం రాష్ట్ర అధ్యాక్షుడు వెంకట్ ముండే,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావ్, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్య బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్‌లాల, సహకార చైర్మన్ కోడప హన్నుపటేల్,ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్, వైస్ ఎంపీపీ చీర్లె లక్ష్మణ్,బీఆర్ఏ సీనియర్ నాయకులు మెస్రం అంబాజీరావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మడావి భీంరావ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కుమ్ర భగవంతరావు, పవన్ జన్నావార్,బీఆర్ఎస్ యువనాయకుడు సతీష్ ముండే సమాధాన్ డోంగ్రే, మెస్రం రాహుల్, గేడం లక్ష్మణ్, పేందూరు లక్ష్మణ్,నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

**● కోవ లక్ష్మి గెలుపునకు కృషి చేయాలి**


తిర్యాణి, నవంబర్ 23: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి గెలుపునకు సమష్టిగా కృషి చేయాలని ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్ మండలం లోని ప్రజాప్రతినిధులను,నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక కృషి చేయాలని కోరారు. ప్రచారంలో భాగంగా మండలంలోని మాణిక్యాపూర్, కొలాంగూడ, నాయకపుగూడ, తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్,సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి గుణవంతరావుతో కలిసి గురువారం హాజరై మాట్లాడారు. ఇంటింటికీ తిరిగి సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముత్యం రాజయ్య, కాసం రాజయ్య, హన్మాండ్ల శంకరయ్య, కిలిశెట్టి శంకరయ్య, శామనపల్లి బ్రహ్మం, ఆయా గ్రామాల్లోని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలుపాల్గొన్నారు.



రెబ్బెనలో ఇంటింటా తిరుగుతూ ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి కూతురు మాన్విత, నాయకులు



జైనూర్ ర్యాలీలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి



ఆసిఫాబాద్ టౌన్ : జిల్లా కేంద్రంలోని సాయినగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కోవ లక్ష్మి కూతురు మాన్విత, నాయకులు